తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం 29 డిసెంబర్ 2025
పేజీలు : 8






## పీడిత ప్రజల కోసం తుది శ్వాస విడిచే వరకు కృషిచేసిన గొప్ప మహనీయుడు

**పాక హనుమంతు అలియాస్ గణేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**చండూరు డిసెంబర్ 28 (జనంసాక్షి)**
ఈనెల 25న ఒడిస్సా రాష్ట్రంలో పోలీసుల ఎన్కౌంటర్లో మరణించిన పాక హనుమంతు ఆలియాస్ గణేష్ మృతదేహాన్ని ఆయన స్వగ్రామం నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో ఆదివారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో నల్లగొండ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో నాకు జూనియర్ గా హనుమంతు ఉన్నాడని తెలిపారు. హనుమంతు నేను విద్యార్థి సంఘంలో పనిచేశామని గుర్తు చేసుకున్నారు.హనుమంతు పీడిత ప్రజల కోసం తుది శ్వాస విడిచే వరకు కృషిచేసిన గొప్ప మహానీయుడని కొనియాడారు. బి.జె.పి ప్రభుత్వం ఆపరేషన్ కంగార్ పేరుతో నక్సలైట్లను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యలను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఖండించారు. పేద ప్రజల కోసం పనిచేస్తున్న మావోయిస్టులను అరెస్టు చేసి జనజీవన స్రవంతిలో కలిపే విధంగా మిగతా 8లో

# ఆసుపత్రి ఆవరణలోనే వ్యర్థాలు..



- వ్యర్థాల ద్వారా దుర్వాసన, పందులు కుక్కలు స్వైర విరాహం
- పొంచి ఉన్న ప్రమాదం..

**దేవరకొండ, డిసెంబర్ 28(జనంసాక్షి)**
జబ్బు చేసిందని ఆసుపత్రికి వెళ్తే, కొత్త జబ్బులు వచ్చే పరిస్థితి.. నల్గొండ జిల్లా దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కనిపిస్తోంది. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స అనంతరం వెలువడే వ్యర్థాలు ఆస్పత్రి ఆవరణలోనే ఎక్కడపడితే అక్కడ ఇష్ట రాజ్యంగా బయట పడవేస్తున్నారు. వ్యర్థాలను బయటపడేయడం వల్ల రోగాలు ప్రాబ్లలే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నిత్యం ఎంతోమంది వివిధ ఆరోగ్య సమస్యలతో ప్రజలు ఆసుపత్రికి వస్తుంటారు.ఆరోగ్యం బాగు చేసుకునేందుకు ఆసుపత్రులకు వెళ్తారు కానీ కొందరు నిర్వాహకుల అలసత్వం వల్ల ఇతరులకు అనారోగ్య సమస్యలు సృష్టిస్తున్నాయని ప్రజలు జంకుతున్నారు. గర్భస్థ మావి, కణజాలాలు, శాస్త్ర చికిత్స అనంతరం వెలువడే వ్యర్థాలు,ఆస్పత్రి ఆవరణలో ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు పడేయడంతో కుక్కలు, పందులు గుంపులు గుంపులుగా చేరడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆస్పత్రి ఆవరణలో వ్యర్థాలు పడేయకుండా, పందులు, కుక్కలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చే కోరుతున్నారు.

**వివరణ:**

**సమస్య పునావృతం కాకుండా చూస్తా..**
ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది కలగకుండా మెడికల్ వ్యర్థాలను సంబంధిత ఏజెన్సీ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలిస్తాం. పారిశుద్ధ కార్మికులతో ప్రతిరోజు ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయిస్తున్నాం. ఆస్పత్రి ఆవరణలో కుక్కలు పందులు రాకుండా తగుచర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగులు,వారి అటెండర్లు మిగిలిపోయిన తినుబండరాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టను ఉపయోగించాలని కోరారు.




**రవి ప్రకాష్**
**దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్**



## దేవరకొండలో
# నకిలీ నోట్ల కలకలం

**దేవరకొండ, డిసెంబర్ 28 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలో ఆదివారం నకిలీ నోట్లు కలకలం రేపాయి. పట్టణంలోని పండ్ల వ్యాపారాస్తులు జహీర్, పద్మా వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి పండ్లు కొనుగోలు చేసి పదిహేను వందల రూపాయలు (ఐదువందల రూపాయల మూడు నోట్లు) నకిలీ నోట్లతో కొనుగోలు చేసి వెళ్ళారు. కొనుగోలుదారుడు వెళ్లిన తర్వాత దొంగ నోట్లు అని తెలిసిన బాధితులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు.



**నకిలీ కరెన్సీపై అప్రమత్తం:**

**పి.వెంకట్ రెడ్డి, సీఐ,**

**దేవరకొండ**
నకిలీ కరెన్సీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ సీఐ పి. వెంకట్ రెడ్డి సూచించారు.

మిగతా 2లో

# మహాత్మా గాంధీ పేరుని తొలగిస్తే ఉద్యమం తప్పదు

- ప్రధాన రహదారిపై కూర్చుని నిరసన తెలిపిన ఎమ్మెల్యే
- మహానుభావుడి పేరును సంక్షేమ పథకం నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికి అవమానకరం
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, డిసెంబర్ 28(జనంసాక్షి):**
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగిస్తే మరో ఉద్యమం తప్పదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గాంధీ బొమ్మలు చేతపట్టుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ బయ్యారం ప్రధాన రహదారిపై కూర్చొని



ఎమ్మెల్యే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలు, రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తూ మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మహాత్మా గాంధీ పేరు దేశానికి గర్వకారణమని, అలాంటి మహానుభావుడి పేరును సంక్షేమ పథకం నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. గాంధీ పేరు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఎక్కడికక్కడ ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ లు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన అక్రిడేషన్ల జారిలో జీవో నెంబర్ 252 సవరించాలి

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ డిమాండ్

**భువనగిరి,డిసెంబర్ 28( జనంసాక్షి)**
వర్కింగ్ జర్నలిస్టుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 252 సవరించాలని,తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో యూనియన్ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఇటీవల ప్రభుత్వం నూతన అక్రిడెషన్లో కోసం జారీ చేసిన జి ఓ నెం. 252 ను తక్షణమే సవరించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఇండ్ల స్థలాలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులకు



హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, జర్నలిస్టులకు గౌరవేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, మండల అధ్యక్షులు కుళ్ళ సిద్దులు,జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివ కుమార్, శనిగరం శ్రీనివాస్, సభ్యుల జహంగీర్ పాల్గొన్నారు.



# దేవరకొండలో నకిలీ నోట్ల కలకలం

ప్రజలు అప్రమత్తంగా లేకపోతే, నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ధనం మూలం ఇదం జగత్ అనే సామెత ఉంది కదా... ఈ రోజుల్లో ప్రతిదీ డబ్బుతోనే ముడిపడి ఉంది. అయితే ఈ డబ్బు పిచ్చితో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో కొందరు మోసగాళ్లు చిరు వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని దొంగ నోట్లతో మోసాలకు పాల్పడుతు ఉంటారు. ఏది ఏమైనా చిరు వ్యాపారస్తులు డబ్బులు తీసుకునే సమయంలో జాగ్రత్తలు వహించాలని పోలీసులు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎటెల్లి పరమేష్

**రామన్నపేట, డిసెంబర్ 28 (జనంసాక్షి):**
మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ఎటెల్లి పరమేశ్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం నేటి నుండే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, పున్న జగన్మోహన్,పిట్ట వెంకట్ రెడ్డి, పిట్ట రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జామిరోద్దీన్, బత్తుల నవీన్, దేవేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

**చండూరు డిసెంబర్ 28 (జనంసాక్షి)**
చండూరు మండల కేంద్రంలో ఆదివారం రోజు స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా లో చండూరు మండల పార్టీ, కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి పార్టీ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్వతంత్రం తెచ్చిన పార్టీ, బడుగు బలహీన వర్గాల పార్టీ, మన దేశానికి ప్రధాన మంత్రులను అందించిన పార్టీ అని మాజీ ప్రధాన మంత్రుల ను స్మరించుకుని వారి ఆశయాలకోసం అందరూ అంకితభావంతో పని చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు పల్లవి, కారింగు రామ్మూర్తి, పన్నాల లింగయ్య, పున్న ధర్మేందర్, బెల్లంకొండ శేఖర్, బీమనపల్లి శేఖర్, భూతరాజు దశరథ, అయితరాజు మల్లేష్, కల్లెట్ల మారయ్య, మాస కృష్ణ, కన్నె బోయిన నాగరాజు,దోమలపల్లి జంగయ్య,మారగొని శివ, అందిరక శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్ రామాంజి గౌడ్‌కు ఘన సన్మానం

**గరిడేపల్లి, డిసెంబర్ 28 (జనం సాక్షి):**
గరిడేపల్లి మండలంలోని రాయిని గూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ ను కితవారిగూడెం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ మియా, ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి వార్డ్ మెంబర్లు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ రామాంజి గౌడ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు ముత్తినేని హరిబాబు, షేక్ సఫియా మీరా, బండారు అంజయ్య, బండారు సైదులు, గూడెపు వెంకటేశ్వర్లు, గుండు పూలమ్మ సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ మహోన్నతమైనది : తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వై. గోపిరెడ్డి

**మునగాల, డిసెంబర్ 28(జనంసాక్షి):**
కె. ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం ఆదివారం కూడా కొనసాగింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ "అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువత" ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఆదివారం శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు, కె. ఆర్. ఆర్. కళాశాల పూర్వ విద్యార్థి వై. గోపిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల సమావేశానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా... కె. ఆర్. ఆర్. కళాశాల పూర్వ విద్యార్థి వై. గోపిరెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవ ఉన్నతమైనదని, సేవ ద్వారా ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవచ్చునని, చదువుతూ పట్టణాల నుండి గ్రామాలకు విద్యార్థులు తరలివచ్చి జాతీయ సేవా పథకం ద్వారా శ్రమదానం, సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రత్యేక శిబిరంతో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని, మానవీయ విలువలను, స్నేహ సంబంధాలను, విజ్ఞానాన్ని పెంచుకోవచ్చునని ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ మాట్లాడుతూ... చేయి చేయి కలిపి గ్రామాలను పరిశుభ్రంగా చేస్తున్న విద్యార్థులు అభినందనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు, మాజీ సబ్ ఇన్స్పెక్టర్ గాలి శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు అజీజ్ మియా, అశ్విని, నరేష్, నరేష్, కామేశ్వరి , కళ్యాణి, బిక్షం, గ్రామపెద్దలు లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, శ్రీను, వెంకన్న, వినోద్,



అంజయ్య, నాగరాజు, లింగయ్య, కనకయ్య, వెంకయ్య, హరీష్, మనోజ్, మహేష్, బాబు, యాదగిరి, ఎన్.ఎస్.ఎస్. సేవకులు, గ్రామ యువకులు, పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తాం

## ఆర్డీఆర్ చూపిన బాటలోనే యూత్ కాంగ్రెస్ కు అండగా ఉంటాం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని,వారు చూపిన బాటలోనే తాము కూడా జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ గుండెకాయ లాంటిదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేలా పని చేయాలని అన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ, మండల కమిటీలను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు. తనను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ప్రతిపాదించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తన గెలుపుకు విశేష కృషిచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నాయకులను సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ లు ఏలిమినేటి సురేష్, రమ్య కృష్ణ, సునీల్ లతో కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య సుధీర్ రెడ్డి, కందుకూరి అంబేద్కర్, సోషల్ మీడియాలో ఇంచార్జ్ రామడుగు నవీన్ చారి, విజయ భాస్కర్, అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, జవీద్, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినయ్, పవన్, సుదీర్, మండల అధ్యక్షులు వాలీ, అల్లేష్, శివ, సృజన్, సమీర్, గణేష్, మహేందర్, సాయి, నాగరాజు, చెంచల నిఖిల్ నాయుడు, లక్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, డిసెంబర్ 28 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు మహ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహనికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసి ఇందిరమ్మ రాజ్యంతో ప్రతి పేద వాడికి న్యాయం చేసిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అలాంటి కాంగ్రెస్ పార్టీ ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి. రవిచంద్ర, స్థానిక సర్పంచ్ గరికె సత్యనారాయణ, నాయకులు పున్న జగన్మోహన్, వనం చంద్రశేఖర్, గుత్త నర్సిరెడ్డి, మహమ్మద్ నాసర్, పిట్టా వెంకట్ రెడ్డి,మీర్జా బషీర్ బేగ్, సాల్వేర్ అశోక్, ఎండీ అక్రం,చిల్లా సురేష్ మధురవేణి, కొత్తపల్లి అబ్రహం కుమార్, బొడ్డు సాలయ్య, గొలుసుల ప్రసాద్,కొమ్ము శేఖర్, కొమ్ము రామస్వామి,బత్తుల నవీన్, బొడ్డు శంకరయ్య, లవణం సాయి, ఎండి హాజర్, కేశవదాస్ ఉదయ్, ఎండి జానీ, కక్కిరేణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసే వరకు ఉద్యమం ఆగదు

- 5వ రోజు కొనసాగిన రీలే నిరాహారదీక్షలు
- ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి.రాష్ట్ర నాయకులు, మండల ఇన్చార్జి యర్ర వీరస్వామిమాదిగ

**మునగాల, డిసెంబర్ 28(జనంసాక్షి):** దళిత జాతి యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని, సంభందిత పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదని, నిరంతరం కొనసాగుతాయని, కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ మహనీయుల విగ్రహాలవద్ద ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి.ల ఆధ్వర్యంలో చేపట్టిన రేలే నిరాహార దీక్షలు ఆదివారంతో 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మునగాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, మునగాల మండల ఇన్చార్జి యర్ర వీరస్వామి మాదిగ మాట్లాడుతూ, కర్ల రాజేష్ చనిపోయి ఇన్ని రోజులు కావస్తున్న కోదాడ సిఐని సస్పెండ్ చేసి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ ఎందుకు సపోర్ట్ చేస్తుందని ప్రశ్నించారు. సురేష్ రెడ్డిపై అట్రాసిటీ కేసు చేసి సస్పెండ్ చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఇంకా బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ దీక్ష శిబిరం కార్యక్రమంలో ఎం.ఎస్. పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు మాదిగ, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, స్వేరో కోదాడ నియోజకవర్గకార్యదర్శి గద్దల మోహన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు మొలుగూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, లంజపల్లి వెంకటేశ్వర్లు, మునగలేటి శ్రావణ్, లంజపల్లి వినయ్ కుమార్, బాలాజీ, అనంతరం స్వేరో కోదాడ నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్, పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు.



## భారీ బందోబస్తు మధ్య పాక హనుమంతు అలియాస్ గణేష్ అంతిమయాత్ర

**చండూరు డిసెంబర్ 28 (జనంసాక్షి)** ఈనెల 25న ఒడిస్సా ఎదురు కాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్ మృతదేహం ఆయన స్వగ్రామమైన చండూరు మండలం పుల్లెంల గ్రామానికి ఆదివారం రోజు చేరుకుంది. మావోయిస్టు అగ్రనేత భౌతికకాయాన్ని చూడగానే కుటుంబ సభ్యులు, బంధువులు,గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన అంతిమయాత్ర పుల్లెంల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మావోయిస్టులు, పౌర హక్కుల సంఘం నేతలు, విప్లవ రచయితల సంఘం ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టిప్పర్ ఢీకోని బండి మీద వ్యక్తి అక్కడికక్కడే మృతి



**చింతలపాలెం(జనంసాక్షి)** చింతలపాలెం మండల కేంద్రంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాణావత్ గాంధీ అనే వ్యక్తి దుర్మారణం చెందాడు. టిప్పర్ ఢీ కొనడంతో బైకర్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. వేగంగా వస్తున్న టిప్పర్ బైక్ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని బంధువులు ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నూతనకల్ డిసెంబర్ 28( జనం సాక్షి)** నూతనకల్ మండల కేంద్రము లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 140 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ఆనాటి నాయకులు భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయడానికి ఒక ఐక్యమత్యం కావాల్సి ఉండగా ఆనాటి స్వతంత్ర సమరయోధులు దేశానికి ఒక పార్టీ ఉండాలని నిర్ణయించి అప్పటి బ్రిటిష్ అధికారి ఏవో హ్యూమ్ చేత డిసెంబర్ 28, 1885 నాడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ముంబాయి లో ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి 100 ఏండ్ల పై చరిత్ర వాస్తవం, నాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆఇఇ కార్యదర్శి, సర్పంచ్లు గుగులోతు కృష్ణా నాయక్, పాండవుల లింగన్న ఉప సర్పంచ్ నాగం సరిత వార్డు సభ్యులు నకిరకంటి మధు, పొట్టపెంజర శ్రీకాంత్, మురగుండ్ల ఉప్పలయ్య మండల కాంగ్రెస్ నాయకులు భురెడ్డి సంజీవరెడ్డి,తోనకనూరి సైదులు గౌడ్,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,బంటు బద్రి, మద్దెల సురేందర్ గౌడ్, బద్దం ప్రశాంత్ రెడ్డి,మూడ్ శంకర్ నాయక్, కుంట్ల చంద్రారెడ్డి,మేడిపల్లి అశోక్,మె?గుళ్ళ వెంకన్న, నకిరకంటి మధు, మూడ్ మోహన్,కందుకూరి శ్రీకాంత్, దేవరకొండ సాయి, మరికంటి అశోక్, మూడ్ చందు, సానబొయిన శంకర్, గుగులోతు వెంకన్న ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో పార్టీ పతాకాన్ని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల కోసం పోరాటం,అభివృద్ధి,సంక్షేమం,ప్రజల భవిష్యత్ అని అన్నారు.దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసి, సామాజిక న్యాయం, సమానత్వం,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు.1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు.దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు.దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు.ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములై కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు.



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు.50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నిలదొక్కుకుందంటే పార్టీ మూల సిద్ధాంతాలు,నాయకులు, కార్యకర్తలు కారణమన్నారు.సోనియాగాంధీ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన, తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యాఫ్ ద్వారానే యూరియా అమ్మకాలు - ఏవో

**కారేపల్లి, డిసెంబర్28(జనంసాక్షి) :** రైతులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు నివారించటానికి యూరియా పంపిణిని ప్రభుత్వం యాఫ్ ద్వారా పంపిణికి సమాయత్తం అవుతుందని సింగరేణి మండల వ్యవసాయాధికారి బీ.అశోక్‌కుమార్ తెలిపారు. ఆదివారం సింగరేణి మండల డీలర్లతో టెలికాన్ఫరేన్స్ నిర్వహించారు. ఈసమావేశంలో ఏవో మాట్లాడుతూ యూరియా యాఫ్ పై రైతులకు అవగాహన కల్పించటానికి వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పురుగుమందులు, ఎరువుల దుకాణాల వద్ద తప్పనిసరిగా వాలంటీర్లను ఏర్పాటు చేసి రైతులకు యాఫ్‌పై అవగాహన కల్పించాలని డీలర్లను ఆదేశించారు. సింగరేణి మండలంలో సోసైటీ ఆధ్వర్యంలోని కారేపల్లి, సీతారాంపురం, మాధారం, గేటుకారేపల్లి సబ్ సెంటర్లలో యూరియా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

## హత్య కేసులో నిందితుడు రిమాండ్

**కారేపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** కారేపల్లి మండలం రూప్లాతండా కు చెందిన భూక్యా హరిదాస్ కొంతకాలం క్రితం అనుమానాస్పద స్థితిలో మఅతి చెందాడు. ఆ కేసు కు సంబంధించి పోలీసులు అదే గ్రామానికి చెందిన నిందితుడు గుగులోత్ శంకర్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ చేసినట్టు సింగరేణి సీఐ నూనావత్ సాగర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆదివారం సిఐ మాట్లాడుతూ భూక్యా హరిదాసు మఅతి కేసులో పూర్తి స్థాయి విచారణ అనంతరం నిందితుడు గుగులోత్ శంకర్ ను రిమాండ్ చేసి, ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు.



## దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ...!

## తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ....!!

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దేవరకొండ, డిసెంబర్ 28 (జనం సాక్షి)** ప్రపంచంలోనే అనేక మంది మహనీయుల సంకల్పంతో ఏర్పడిన అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని దేవరకొండ



ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ మేరకు ? పార్టీ శ్రేణులతో కలిసి జెండాలను ఎగురవేశారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో పార్టీ పాత్ర ఎనలేనిదని అన్నారు. అనంతరం ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు మార్చడాన్ని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారు. ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ యునూస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వేణుధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నజీర్ అహ్మద్, సురేష్ గౌడ్, రహత్ అలీ, రయీస్, పున్నబోయిన సైదులు, గోవింద్ యాదవ్,తుల్చా నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సర్పంచులు కొర్ర రాంసింగ్ నాయక్,బాబు రామ్,ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతలపాలెం(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని,రైసింగ్ కాంగ్రెస్‌గా 2029లో మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని,అదేవిధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రధానిగా రాహుల్ గాంధీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు లకావత్ సైదులు,కరణం హనుమయ్య, మలావత్ సామ్య,రాములు నాయక్,సకినాల తిరుపతిరావు,గుగులోత్ శ్రీను నాయక్,పార్టీ సీనియర్ నాయకులు హనిమిరెడ్డి,సీతారెడ్డి,రంగాచారి,శ్రీనివాసరెడ్డి, జానీమియా, మతిన్,శంకరాచారి,దొండ పాటి వెంకటరెడ్డి,గంధం చంద్రయ్య, చింతల చెరువు కొండ,వాంకుడోత్ హుస్సేన్,రామకృష్ణారెడ్డి, రామిరెడ్డి, నరేందర్ రెడ్డి,సంతోష్, కృష్ణారెడ్డి, నాగాచారీ, హుస్సేన్, రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన చేపల సోసైటీ



**కారేపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** కారేపల్లి మండల పరిధిలోని గేటుకారేపల్లి, రేగులగూడెం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పూసం ఎల్లయ్య, వీసం మోతీ వీరస్వామి లను మత్స్యసహకార సంఘాల సభ్యులు ఆదివారం సన్మానించారు. ఈసందర్భంగా సీనియర్ మత్ససహకార సంఘ సభ్యులు తోటకూరి సుధాకర్ మాట్లాడుతూ మత్స్యసహకార సంఘం సభ్యులకు సర్పంచ్‌లు అన్ని విధాల సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈసం ఐలయ్య, భూక్యబంగి, భూక్యా చిట్టిబాబు, పిట్టల వెంకటేశ్వర్లు, మాడె సత్యనారాయణ, రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, నూతలపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## నన్ను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

## గుర్రంపోడు సర్పంచ్ జాల యాదయ్య

**గుర్రంపోడుడిసెంబర్ 28(జనంసాక్షి)** తనపై నమ్మకం ఉంచి సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన గుర్రంపోడు మండల కేంద్ర ప్రజలకు,ఓటర్లకు మరియు కార్యకర్తలకు సర్పంచ్ జాల యాదయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు,అండగా నిలిచిన మహిళలకు మరియు ప్రతి ఓటరుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మండలకేంద్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను.ప్రజలకు ఏ కష్టం వచ్చినా,ఏ సమస్య ఉన్నా నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను"అని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మండల కంద్రంలోని సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తానని,అందరి సహకారంతో గుర్రంపోడును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు మద్దతుదారులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచులను సన్మానించిన గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు

**గుర్రంపోడు డిసెంబర్ 28 (జనంసాక్షి)** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో భారీ మెజారిటీతో



గెలుపొందిన గుర్రంపోడు మండల కేంద్ర సర్పంచ్ జాల యాదయ్య యాదవ్,పిట్టలగూడెం సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి లను ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వద్దిరెడ్డి శివారెడ్డి, దాము యాలాద్రి, పోలేపల్లి శేఖర్ లు ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ ..తమ గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మండల ప్రజలకు తెలియజేయడానికి ప్రెస్ క్లబ్ సభ్యులు సహకరించాలని కోరారు.

# జాతిపిత మహాత్మా గాంధీ పేరు రద్దు పై రాస్తారోకో



**సంస్థాన్ నారాయణపూర్. డిసెంబర్ 28 ( జనంసాక్షి):** ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసించడం జరిగింది. ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగా గార్చటం తో పాటు అమలు బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితముగా జాతి పితమహాత్మా గాంధీ పేరును తొలగించడాని తీవ్రంగా ఖండిస్తున్నాము. పేదలకు గ్రామీణ ప్రాంతాల కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేయడం పేదల కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా బిజెపి ప్రభుత్వం చేయటం విరమించు కోవాలని కోరనైనది. పేదలకు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించటం వెంటనే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది. బడుగు బలహీన వర్గాలు కూలీలు నిరుపేదలను పొట్ట కొట్టడం కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఈ సందర్భంగా రాస్తారోకోను ఉద్దేశించి డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి నోముల మాధవరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దోనూర్ జైపాల్ రెడ్డి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్. సీనియర్ నాయకులు జక్కడి బాల్ రెడ్డి స్థానిక నారాయణ పురం సర్పంచ్ శ్రీమతి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు రతుపల్లి యాదయ్య. ఐఎన్టియుసి మండల అధ్యక్షులు రాచకొండ లింగస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు గుదే మల్లేష్ యాదవ్ వ్.మండలయూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిలువేరు శంకర్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు కొండ నవీన్ గౌడ్ 1వా వార్డ్ మెంబర్లు బలుగూరి శివకుమార్ 4వ వార్డ్ మెంబర్ సురపల్లి వెంకటేశం మాజీ వార్డ్ మెంబర్ బోమ్మరబోయిన రవికుమార్ చెరుకుపల్లి భాస్కర్ రాస మల్ల వీరస్వామి ఏపూరి గోపాల్ బోయినీ శంకరయ్య కొత్త గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య. కాంగ్రెస్ నాయకులు పాల కుర్ల స్వామి గౌడ్ మారగొ ని శంకర్ గౌడ్ గను గంటి రాజు గౌడ్. కడారి యశ్వంత్ యాదవ్. గొల్లూరి బిక్షంసాగర్ అయితగోని వెంకన్న గౌడ్ రేవనపల్లి బిక్షపతి పెద్దగోని రాజు చిలువేరు నరసింహ. వాంకుడోత్ శీనాయక్ ముందుగుల గంగయ్య మందు గుల శ్రీనివాసులు. ఈసం శివకుమార్. రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 141 వ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### టేకులపల్లి, బోడులో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి,డిసెంబర్ 28(జనంసాక్షి):** టేకులపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం జరిగిన ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం బోడులో ఆ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్యను ప్రత్యేకంగా ఆహ్వానించి జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకకు మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కటింగ్ అనంతరం ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. భారత స్వాతంత్ర ఉద్యమానికి ఎందరో మహానుభావులు ఆత్మ త్యాగఫలంతో అఖిల భారత కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్రం సిద్ధించిందన్నారు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన అఖిలభారత కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం దేశవ్యాప్తంగా వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య దేవా నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కాంగ్రెస్ 140 వ ఆవిర్భావదినోత్సవం

### జెండా ఆవిష్కరించిన సూదిని జగదీశ్వర్ రెడ్డి

గుర్రంపోడు:డిసెంబర్ 28 (జనంసాక్షి)

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1885 డిసెంబర్ 28న ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, స్వతంత్ర భారత నిర్మాణంలో కాంగ్రెస్ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. గాంధీ,నెహ్రూ వంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగదీశ్వర్ రెడ్డి కోరారు.జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,చనమల్ల జగదీశ్వర్ రెడ్డి,జాల చిన్న సత్తయ్య యాదవ్,చనమల్ల యాదవ రెడ్డి,మరెడ్డి యాదగిరి రెడ్డి,కమతం జగదీశ్వర్ రెడ్డి,మేడి వెంకన్న,మండల కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నూతన సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి పూర్వ వైభవం రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ రావాలి

○జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు మార్చడం సిగ్గుచేటు

○కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన పిసిసి కార్యవర్గ సభ్యులు దూది పాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలనలో మగ్గిపోతున్న తరుణంలో భారతదేశం కోసం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ఆవిర్భవించిందన్నారు. నెహ్రూ గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగ్ యూపీఏ ప్రభుత్వాలు చేసిన ఆర్థిక సంస్కరణల వల్లే భారత్ అభివృద్ధి, టెక్నాలజీలో ముందుందన్నారు. 2004లో సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక మంది మేధావులతో సంప్రదించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ పెంచడానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని వివరించారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు మార్చడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లాంటి మతతత్వ పార్టీలు మతాన్ని అడ్డం పెట్టుకుని హిందుత్వ ముసుగులో రాజకీయ ప్రయోజనం పొందడానికి ఎన్నికల ముందు కొత్త చట్టాలు తీసుకొచ్చి మీరు రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తే దేశ ప్రజలు ఊరుకోరన్నారు. మతతత్వ పార్టీల నాయకులను ప్రజలు మిమ్మల్ని క్షమించరన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని వింత పోకడలతో బీజేపీ విర్రవీగుతోందని విమర్శించారు. బిజెపి బిఆర్ఎస్ రెండూ ఒకటేనని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, సర్పంచ్ రవి నాయక్, ఉపసర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు ఊరే నరేష్, బూడిద మంజుల మల్లేష్ యాదవ్, బొడిగె శంకర్ గౌడ్, వస్కుల బక్కలయ్య, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్, మాడుగుల యాదగిరి, జగన్ నాయక్, మంగ్యా నాయక్, అందుకుల లింగయ్య, రామావత్ కృష్ణ నాయక్, పేర్ల వెంకన్న, ఇస్లావత్ సురేష్ నాయక్, అనిల్ యాదవ్, సిద్దు, బొడ్డుపల్లి యాదగిరి, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం

○వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయ రంగంలో ఇంకా ఎదగాలి..

○గెలుపొందిన నాయకులకు మండూరు కాపు సంఘం తరపున ఘనంగా సన్మానం..



మణుగూరు, డిసెంబర్ 28 (జనం సాక్షి): మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన వారికి సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఆదివారం మణుగూరు సంఘ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మున్నూరుకాపు సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులు వివిధ పార్టీలలో ఉప సర్పంచ్ లు గాండ్ల సురేష్, గువ్వా రాంబాబు, పెనుగొండ మహేష్, వార్డ్ మెంబర్లుగా మాదాడి రాజేష్, మద్దిశెట్టి అనిల్ నాయుడు, అడబాల సత్యవతి,బిల్లా రూప, దాచేపల్లి దుర్గ ఎన్నికైన సందర్భంగా వారిని మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ కార్యాలయంలో ఘనంగా శాలువాలు కప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గెలిచిన ప్రతి ఒక్కరు తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంఘ గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని కోరారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయ రంగంలో ఇంకా పెద్ద పదవులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్, వలసాల వెంకట రామారావు, ఎడవల్లి వెంకటయ్య, కుర్రి నాగేశ్వరరావు, వుటుకూరు సత్యనారాయణ, గోపిశెట్టి శివయ్య, గాజుల రమేష్,పోట్ల ముత్తయ్య,లక్ష్మిశెట్టి ప్రసాద్, పెండ్యాల నాగేశ్వరరావు, మామిడిపల్లి సీతారాములు, మామిడిపల్లి శ్రీనివాస్, మిరియాల భాస్కర్, బత్తిని రామచందర్, మీసాల దుర్గారావు, మేడ నాగేశ్వరరావు, అమూల్ శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, తంతరపల్లి శోభన్, తంతరపల్లి కృష్ణ,బత్తుల శ్రీనివాస్, పూజారి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు

జాతీయ ఉపాధి హామీ పథకం లోని గాంధీ పేరు తొలగింపును వ్యతిరేకిస్తూ నిరసన..





బూర్గంపహాడ్ డిసెంబర్ 28 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 141వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన జరిగిందని, 3 దశలుగా పోరాటం చేసి పరాయి పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన ఘన చరిత్ర గలిగిన పార్టీ అని, తెలంగాణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దని అన్నారు. కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాత్మా గాంధీ చిత్రపటాన్ని చేతభూని 2006 లో మన్మోహన్ సింఘ్ ప్రధానిగా వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కొరకు అత్యంత ప్రతిష్టత్మకంగా ప్రారంభించిన మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకం లోని గాంధి పేరుని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, బూర్గంపహాడ్ గ్రామ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, చల్లా వెంకట నారాయణ, చిప్పా రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమూద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన నాట్యగురు తిరుపతి స్వామి బృందం



కోదాడ టౌన్ డిసెంబర్ 28 ( జనంసాక్షి ); శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వాహకుడు నాట్యగురు తిరుపతి స్వామి తన పది మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారని హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఈ రికార్డును సాధించారు. రికార్డులు సాధించిన విద్యార్థులు కుసుమ, హరిత, ఆధ్య,రక్షిత, అన్వి, మేఘన, తన్వి, దర్శిక, ద్యుతి, ఉద్విత పిల్లలతో పాటు, తల్లిదండ్రులు తమ పిల్లలు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం గొప్ప విషయమని ఇది కోదాడ పట్టణానికి ఎంతో గర్వకారణమని అన్నారు. పిల్లలకు నృత్యంలో ఇంత అద్భుతంగా శిక్షణ ఇచ్చినందుకు నాట్యగురువు తిరుపతి స్వామికి వారు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రజక ఆత్మీయ సమ్మేళనం

○రజకులు ఐక్యంగా ముందుకు సాగాలి

○ముఖ్య అతిథిగా వి ఐ వెంకట పుల్లయ్య





మణుగూరు డిసెంబర్ 28 (జనంసాక్షి): రజక కులస్తులు ఐక్యంగా ముందుకు సాగాలని భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. ఆదివారం మణుగూరు తోగ్గూడెం శ్రీ సమ్మక్క,సారక్క ఆలయం వద్ద మణుగూరు మండల రజక కుటుంబాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం(వన భోజనాలు)ఘనంగా నిర్వహించారు. వన భోజన కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు పన్నెండు వందల మంది రజకులు పాల్గొన్నారు. ముందుగా పీ వీ కాలనీ క్రాస్ రోడ్ వద్దనున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ... రజకులు అన్ని రంగాల్లో రాణించాలని..ప్రతీ ఏడాది ఒకసారి రజకులు అంతా ఒకచోట చేరి కష్ట,సుఖాలను పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మిమిక్రి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో చిటికెన భాస్కర్,పున్నం భిక్షపతి,వల్లంకొండ అప్పయ్య,పున్నం ఉమామహేశ్వరరావు, ముజాకర్, పొనగంటి కృష్ణ, రాపర్తి శ్రీ హరి, అక్కినేపల్లి సత్యనారాయణ,సత్తు యాకయ్య, పొన్నా కనకయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, ఆర్.రామ్మూర్తి, ఖంభంపాటి శ్రీనివాసరావు, చామంచుల శ్రీను,ఘంటసాల శ్రీను,నిమ్మల భాస్కర్,గంగాధర్,యాదగిరి,కుమ్మరికుంట్ల వెంకట సోములు ,రాపర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక:**

మణుగూరు మండల రజక సంఘం అధ్యక్షులుగా పున్నం ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా తనకం ముజాకర్, కోశాధికారిగా వల్లంకొండ అప్పయ్య, ఉపాధ్యక్షులుగా కుమ్మరికుంట్ల సుధాకర్ లతో పాటు...ఇస్త్రీ షాపుల మండల కమిటీ అధ్యక్షులుగా ఘంటసాల శ్రీను,కార్యదర్శిగా ఆరెల్లి సంపత్,కోశాధికారిగా పరిపెల్లి మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నేనున్నానంటూ బాధితుడికి ఆర్థిక సాయం

○ సారపాక తన తండ్రి ధరావత్ రాజు చేతుల మీద పెరిగిన గ్రామం..

○ మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్..





బూర్గంపహాడ్ డిసెంబర్ 28 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ నేనున్నానంటూ బాధితునికి రూ. 40,000 ఆర్థిక సాయం అందజేశారు. సారపాక లోని మసీద్ రోడ్ లో ఉన్న గణేష్ కాలనీ వాసి మామిడాల సాయి ఇటీవల అయ్యప్ప దీక్ష అనంతరం ఇరుముడి సమర్పించడానికి శబరిమలై వెళ్లిన క్రమంలో త్రివేంద్రంలో పెద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొన్న సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ బాధితుడు సాయి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బాధితుడు వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ క్రమంలో ధరావత్ చందు నాయక్ మాట్లాడుతూ సారపాక పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని, గ్రామ ప్రజలు తన కుటుంబంతో సమానమని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తన వంతు సాయాన్ని అందజేస్తానని అన్నారు. తనకు పార్టీల తోని పని లేదని, సారపాక గ్రామము తన తండ్రి స్వర్గీయ ధరావత్ రాజు చేతుల మీద పెరిగిన గ్రామం అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాసరెడ్డి, రఘు, రాంబాబు, యేసు, ప్రేమ్, రాజు, డేవిడ్, భద్రు నాయక్, వెంకన్న, అనుచరులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పెనుబల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వి ఎం బంజర్ రింగ్ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చీకటి రామారావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుమర్తి విశ్వనాథ్, ఈడా కమలాకర్, దొంతు మాధవ, విఎం బంజర్ సర్పంచ్ భూక్య ప్రసాద్, గంగదేవి పాడు సర్పంచ్ మాలోత్ రాధాకృష్ణ, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆచంటి శ్రీనివాసరావు, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**చంద్రుగొండ,డిసెంబర్ 28( జనంసాక్షి):** చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాలలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ 141 వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్లో చంద్రుగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గెలిచిన అనంతరం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి భోజన నాయక్ ఫజల్ భక్ష్ కిరణ్ రెడ్డి బుంగ శ్రీను ఇమ్రాన్ చాపలమడుగు లక్ష్మణ్ అన్వార్ గడ్డం శ్రీను షబ్బీర్ నిమ్మగడ్డ శ్రీను కడియాల పుల్లయ్య సాయికుమార్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్రప్రభుత్వం

**మధిర, డిసెంబర్ 28 (జనంసాక్షి):** ఏఐసీసీ మరియు టీపీసీసీ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆదివారం మధిర పట్టణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును వీబీ-జీ రామ్ గా మార్చటంపై నిరసన ర్యాలీ నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ×మిరియాల వెంకటరమణ గుప్తా× మరియు కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటం ఉన్న ఫోటోలను చేతపట్టుకొని మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అన్నారు.దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా



అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు. అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు. గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తురని విమర్శించారుఈ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం మార్పుపై కాంగ్రెస్ పార్టీ నిరసన

**పెనుబల్లి డిసెంబర్ 28(జనంసాక్షి)** కేంద్ర ప్రభుత్వంమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెనుబల్లి మండలం విఎం బంజర్ రింగ్ సెంటర్లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో ప్రధాని నరేంద్ర మోడీపై, కేంద్ర ప్రభుత్వంపై నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన పార్టీ కాంగ్రెస్

కల్లూరు డిసెంబర్ 28(జనం సాక్షి)...
దేశ స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలతో దేశాన్నిముందుకు నడిపిందని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పట్టణ మెయిన్ సెంటర్లో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల కేకును కట్ చేసి కోలాహలంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి తదితరులు ప్రసంగించారు.స్వాతంత్ర్య సమరం నుంచి ఆధునిక భారత నిర్మాణం వరకు ప్రజాస్వామ్యానికి రక్షణగా దేశానికే దిశానిర్దేశం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గొప్ప ఆశయంతో పేద కూలీలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టికాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసి లక్ష కోట్ల బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వంలో కేటాయిస్తే ఆ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర జరుగుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని ప్రపంచమంతా జాతిపితగా కొలుస్తుంటే ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం,ఈపథకాన్నినిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను ,బ్యాంకులు జాతీయం చేసి సామాన్యుడు కూడా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం కలిగిందంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం నిలబడడానికి అవసరమైన రాజ్యాంగాన్ని అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు..ఈ దేశ సమగ్రత, సమైక్యత కోసం గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. తొలుత కల్లూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకాంగ్రెస్ పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించటాన్ని నిరసిస్తూ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,భాగం ప్రభాకర్ చౌదరి, పొట్రు అర్జున్ రావు, కీసర మోహన రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ బాజీ భాయ్ , ఆళ్ల కుంటనరసింహారావు, బొల్లం రామారావు, మాదిరాజు అన్నం రాజు, జంగా పిచ్చి రెడ్డి, లక్కినేని కృష్ణ, మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల కృష్ణారెడ్డి,భూక్య శివకుమార్ నాయక్ కొండపల్లి శ్రీమన్నారాయణ, మర్సకట్ల బాలశౌరి, కత్తి కృష్ణారెడ్డి, నోటి కృష్ణారెడ్డి, కర్నాటి అప్పి రెడ్డి,గుగులోతు నాగరాజు, రేపాకుల రామకృష్ణ,బొల్లెపోగు పెద్ద రామకృష్ణ, శీలం నాగిరెడ్డి,దామాల రాజు, దామల సురేష్, బైర్ల కాంతారావు, మేకల రవికుమార్, ఖమ్మం పాటి శ్రీనివాసరావు, భానోత్ చందు నాయక్, రాజ బోయిన శ్రీను, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, పెద్ద బోయిన రామ నర్సింహారావు, ఎనుముల రాము యాదవ్, కుంచాల వీరయ్య, ఎండి అయూబ్, కుంచాల గురవయ్య, బాల నాగేశ్వరరావు, కొర్ర నరసింహారావు, దేవరపల్లి శ్రీనివాసరావు, కొంగర నాగేశ్వరరావు పలువురు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.











## పాక హనుమంతు అలియాస్ గణేష్ ఎన్ కౌంటర్ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే : గడ్డం లక్ష్మణ్

**చండూరు డిసెంబర్ 28 (జనంసాక్షి)**
మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేశ్ బూటకపు ఎన్ కౌంటర్ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ఆరోపించారు. ఆదివారం గణేశ్ అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీ.జే.పీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లకు పాల్పడుతోందన్నారు. అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కంగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

### అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సుర్వీ మల్లేష్ గౌడ్

**చౌటుప్పల్ డిసెంబర్ 28 (జనంసాక్షి)**
గ్రామ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ ముఖ్య నాయకులు, యువకులు కలిసి గ్రామంలోని అన్ని వార్డుల్లో ముమ్మరంగా పర్యటించారు. గ్రామంలోని అన్ని వార్డులతో పాటు,రోడ్డు వద్ద ఉన్న కాలనీ , జిల్లేడు చెల్క ప్రాంతాల్లో బృందాలుగా విడిపోయి కలియతిరిగారు.ప్రతి వీధిలోనూ పర్యటించి డ్రైనేజీ,మంచి నీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే నమోదు చేసుకుని,వాటి తక్షణ పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లందాసు మహేష్ గౌడ్,వార్డు సభ్యులు బత్తుల అనూష మహేష్ గౌడ్, పాలెం వెంకటేష్, ముద్దం లింగస్వామి



గౌడ్,దొడ్ల అండాలు శేట్టయ్యా గౌడ్,దండుగల వెంకటేష్,బొమ్మని శ్రావణి స్వామి గౌడ్, రాపోలు రేణుక మల్లేష్, పర్నె శ్రీధర్ రెడ్డి, బీమగోని మల్లేష్ గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, యాట మహేందర్, ఓర్సు రాజు, బెడద రఘునందన్, పందుల మణికుమార్, పర్నె కృష్ణ కిషోర్ రెడ్డి, పర్నె కృపాకరన్ రెడ్డి, సుర్వి అజయ్, సుర్వి గణేష్, గంగిరెడ్డి శేఖర్ రెడ్డి, సురేష్, బుచ్చయ్య, భీమగోని చంద్రశేఖర్, దేవయ్య, నర్సింహ, నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ పోటీల్లో గౌస్ కొండ చిన్నారుల సత్తా





భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 28 (జనం సాక్షి):
ఇటీవల ఢిల్లీలో యూవైఎస్ఎఫ్ (యునైటెడ్ యోగా స్పోర్ట్స్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ అంతర్జాతీయ యోగ పోటీల్లో గౌస్ కొండ గ్రామానికి చెందిన చిన్నారులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటారు. బాలికల విభాగంలో గౌస్ కొండ గ్రామ ఉప సర్పంచ్ వాకిటి బాల్ రెడ్డి గీత దంపతుల కూతురు వాకిటి ఆరాధ్య రెడ్డి మొదటి స్థానం సాధించగా, బాలుర విభాగంలో జంగారెడ్డి లక్ష్మి దంపతుల కుమారుడు వాకిటి రిషివర్ధన్ రెడ్డి తొలి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దీన్ దయాళ్ ఆడిటోరియం ఆవరణలో జరిగిన ఈ యోగ పోటీల్లో ఆరాధ్య, రిషివర్ధన్ రెడ్డిలు చేసిన యోగాసనాల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ విజయం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేయగా, యోగ గురువు నరేష్ చిన్నారులను అభినందించారు. ఇలాగే భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పోటీల్లో పాల్గొన్న యోగ సాధకులు, స్థానికులు ఆరాధ్య, రిషివర్ధన్ రెడ్డిలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## మన్ కీ బాత్ ను వీక్షించిన బిజెపి శ్రేణులు

**రామన్నపేట, డిసెంబర్ 28 (జనంసాక్షి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 129వ కార్యక్రమాన్ని మునిపంపుల బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం వీక్షించారు. మండలంలోని మునిపంపుల బోటిమీదిగూడెంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలకలపల్లి గిరి ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వం ాచారి పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాటుపడుతుందని నిరంతరం అట్టడుగు వర్గాల వారికి న్యాయం చేకూరే విధంగా అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిలో భారత్ నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు యాదాసు లక్ష్మణ్ కుమార్,డోగిపర్తి భాస్కర్,ఏలూరి రవి,చోల్లేటి చంద్రశేఖరాచారి, గుండాల అంజయ్య,శుభకోటి శశి కృష్ణమాచారి,కర్నాటి నరేష్ నేత,తెలకలపల్లి పెద్ద బిక్షం,మామిండ్ల కృష్ణ,ఆదొండ హరినాథ్,బూడిద ఉదయ్ కుమార్,పున్న శ్రీకాంత్,మామిళ్ళ రామ్ నరేందర్,సూరపల్లి నరేష్,కొమిరి తిరుమల్,ఆదొండ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

### దేశ రక్షణ, క్రీడా విజయాలపై ప్రధాని ప్రసంగం

**చౌటుప్పల్, డిసెంబర్ 28(జనంసాక్షి)**
మున్సిపల్ కేంద్రంలోని 32, 33, 36వ బూతులలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 129వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ఆదివారం ప్రధాని ప్రసంగాన్ని పార్టీ శ్రేణులు, స్థానికులు కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందని, నేటి భారతదేశం రక్షణ రంగంలో ఎటువంటి రాజీ పడబోదని ప్రపంచానికి చాటిచెప్పిందని కొనియాడారు. వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అదే భావోద్వేగం కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది భారత పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడం, మహిళా క్రికెటర్లు అంతర్జాతీయ కప్ గెలవడంతో పాటు వివిధ క్రీడల్లో మన అథ్లెట్లు మరెన్నో పతకాలు సాధించడం దేశానికి గర్వకారణమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, దూడల బిక్షం గౌడ్,



ముత్యాల భూపాల్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, కట్ట కృష్ణ, ఉబ్బు బిక్షపతి, దిండు భాస్కర్, కడారి ఐలయ్య యాదవ్, గోషిక పురుషోత్తం, బడుగు కృష్ణ , గోశిక నీరజ, బూత్ అధ్యక్షులు గోషిక భావనా ఋషి, గోషిక ధనంజయ, గోషిక నరహరి, జెల్లా నారాయణ, పేరపల్లి లింగస్వామి, పోలోజు నరసింహ చారి, గోశిక మురళి, శ్రీనివాస్, జనార్ధన్, ప్రమీల, దేవకమ్మ, దివ్య, లక్ష్మమ్మ, బాలరత్నం, బొడ్డు మల్లేశం, గణేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల కోసం తుది శ్వాస విడిచే వరకు కృషిచేసిన గొప్ప మహోనీయుడు

కృషి చేయాలి తప్ప ఎన్కౌంటర్లు చేసి ప్రాణాలు తీయడం కేంద్ర ప్రభుత్వానికి సబబు కాదని అన్నారు. యావత్తు ప్రజానీకం ప్రజల కోసం పనిచేసిన నాయకులను ఎప్పటికీ తమ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.



## నేడు సూర్యాపేటకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

**సూర్యాపేట (జనంసాక్షి):**
నేడు జిల్లా కేంద్రంలోని జీవివి గార్డెన్ లో జరిగే సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరు కానున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి కూడా పాల్గొననున్నట్లు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించేందుకు కార్యకర్తలకు అవసరమైన సూచనలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరిస్తారని అన్నారు. అనంతరం ఇటీవల గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పోచంపల్లిలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం




**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 28 (జనం సాక్షి):**
భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ చరిత్రతో పాటు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

తుంగతుర్తి డిసెంబర్ 28(జనం సాక్షి)
తుంగతుర్తి మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించారు ఈ మేరకు మాజీ మంత్రివర్యులు కీశే రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసం లో పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ పతాకావిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ అంటే ప్రజల కోసం పోరాటం,కాంగ్రెస్ అంటే అభివృద్ధి,సంక్షేమం,కాంగ్రెస్ అంటే ప్రజల భవిష్యత్ అని దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసి, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఏకైక పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చారని అన్నారు, దేశం కోసం శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలను అర్పించిన మహానుభావులని కొనియాడారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి గంగరాజు యాదవ్, సవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, వార్డు మెంబర్ ఎల్లబోయిన శ్రీకాంత్ నాయుడు, రామాలయం గుడి చైర్మన్ ఎనగందుల సంజీవ, ముత్యాల వెంకన్న, కటకం కృష్ణయ్య, అక్కినపల్లి నరేష్, బొంకూరి రమేష్, కుంచాల ప్రవీణ్ రెడ్డి, బొంకూరి నాగయ్య, ఉప్పుల రాములు, ఆకార భాస్కర్, ఎస్కే హస్సేన్, కొండ పరుశు రాం, సుమన్, భుజంగరావు, కొండగడుపుల నవీన్, అశోక్, అక్కినపల్లి రాములు, ఎర్ర అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

## హాలియాలో నూతన లాప్రోస్కోపీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి..

**హాలియా, డిసెంబర్ 28 జనంసాక్షి:**
నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని హాలియా పట్టణం సాగర్ రోడ్డులో ఉన్న నిర్మల హాస్పిటల్‌లో నూతన లాప్రోస్కోపీ సెంటర్‌ను నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యుడు యం.సి.కోటిరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ పానుగోతు రవి నాయక్ సారధ్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ లాప్రోస్కోపీ సెంటర్‌తో పాటు ఆర్థోపెడిక్ (సీఎం) విభాగాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో అవసరమని తెలిపారు. హాలియా పట్టణంలో నూతన టెక్నాలజీతో



కూడిన వైద్య సేవలు ప్రారంభం కావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు, యువ నాయకులు అశోక్ నాయక్, రవికుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏసురాజు దుర్గయ్య

**పెన్ పహాడ్ డిసెంబర్ 208 (జనం సాక్షి) :**



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఏసురాజు దుర్గయ్య గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గ్రామంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఎన్నిక నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా రణపంగ జానయ్య, యూత్ కమిటీ అధ్యక్షుడిగా నల్లపు రాకేష్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన దుర్గయ్య మాట్లాడుతూ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త వెన్నంటి ఉండి కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉండి రానున్న కాలంలో ఎన్నికలు జరిగినా గ్రామంలో అధిక ఓట్లు సాధించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు తన ఎన్నిక పట్ల సహకరించిన రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు దుర్గయ్య ఎన్నిక పట్ల పలువురు బిఆర్ఎస్ తో పాటు వివిధ పార్టీల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు...

## వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

### తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**పెన్ పహాడ్ డిసెంబర్ 28 (జనంసాక్షి) :**



రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన పురగిరి క్షత్రియ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేపల్లి దుర్గారావు ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసి మాట్లాడారు. వికలాంగులకు ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతి సహాయాన్ని అందించెందుకు ప్రభుత్వం కొత్త నిశ్చయంతో ఉందని అంతేకాకుండా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు హామీలో ప్రకటించని అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచులను రాష్ట్ర ప్రజలు ఎన్నుకోవడం జరిగిందన్నారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు అనంతరం మల్లెపల్లి దుర్గారావు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి భరత్, మల్లె పల్లి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు..

### బిఆర్ఎస్ ను విడి కాంగ్రెస్ లో చేరిన హన్మాపూర్ సర్పంచ్‌కి

# సన్మాన కార్యక్రమం నిర్వహించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**భువనగిరి, డిసెంబర్ 28 (జనంసాక్షి)**

భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామ సర్పంచ్ గా 'FS పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన కృష్ణ ను రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారికి పార్టీ లో చేరిన సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు హన్మాపూర్ గ్రామా అభివృద్ధి కి కృషి చేస్తా అని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండలపార్టీ నాయకులు తదితరులు పాల్గున్నారు.





## తక్కలపల్లి రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటాం

**తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ**

**భువనగిరి, డిసెంబర్ 28 (జనంసాక్షి)**

తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి రాజేందర్ ఆకస్మిక మరణాన్ని తెలంగాణ మాదిగ జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోయారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ తోపాటు మాదిగ జర్నలిస్టులు తక్కలపల్లి రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పి భగవంతుడు మీ కుటుంబాన్నికి ఎల్లవేళలా అండగా ఉంటాడని వారికి మన ధైర్యాన్ని ఇచ్చారు. రాజేంద్ర మరణం తెలంగాణ మాదిగ జర్నలిస్టు పోరానికి తీరనిలోటని రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ కుటుంబ సభ్యులు మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్, రాష్ట్ర నాయకులు చుంచు లింగన్న,మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్.. తెలంగాణ మాదిగ జర్నలిస్టు పోరం రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్, దుబ్బ నగేష్, పెద్దింటి సురేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి తగ్గని ఆదరణ

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం

లింగాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం



**పెన్ పహాడ్ డిసెంబర్ 28 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్న సీతారాంరెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో కేశిరెడ్డి శ్రీ వాసవి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు మండలంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు బ్యాంకు తగ్గలేదని అతి కొద్ది తేడా ఓట్లతోనే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కొందరు ఓటమి పాలు రావడం జరిగిందని పార్టీ బలోపేతానికి గ్రామాల్లో ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండలంలోని ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలి అన్నారు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసి కేవలం ఒక్క ఓటు తేడాతో ఓటమి పాలైన గ్రామానికి చెందిన కేసిరెడ్డి శ్రీ వాసవి కోటిరెడ్డి లను పరామర్శించి అధైర్యపడవద్దని ధైర్యాన్ని అందించారు అనంతరం గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, వార్డు సభ్యులు నల్లపు రవి, గుండు సంధ్య, నాయకులు నాతాల జానకిరామ్ రెడ్డి, నల్లపు శ్రీనివాస్, మామిడి శ్రీధర్, రణపంగ సైదులు, మామిడి నవీన్, గుండు సతీష్, గుండు మణిదీప్, రణపంగ దుర్గయ్య, ఏసురాజు దుర్గయ్య, రణపంగ జానయ్య,నల్లపు రాకేష్,ఎడవెల్లి కృష్ణారెడ్డి,నల్లపు హరిబాబు, బత్తిని అశ్వద్ధామ, తదితరులు పాల్గొన్నారు..

## సర్పంచ్ లను సన్మానించిన మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 28 (జనం సాక్షి):**



మండలంలో నూతనంగా ఎన్నికై విజయం సాధించిన బిఆర్ఎస్ సర్పంచులు, ఉపసర్పంచులను మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధుల సేవలను కొనియాడుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సామ రవీందర్ రెడ్డి, కర్నాటి వరలక్ష్మి పాండు, ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్, మండల రేణమ్మ శంకరయ్య, రాగిరు నర్మదా సత్యనారాయణ, చిలువేరు లక్ష్మయ్య, ఉపసర్పంచులు ఆర్ల లింగస్వామి యాదవ్, గంగాదేవి గురువయ్య యాదవ్, రమావత్ రాజు నాయక్, కొమరి విజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాభారతి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట(జనంసాక్షి) :**

జిల్లా కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ లో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు. నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తమ విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు. కష్టాల్లో ఉన్న మిత్రులను ఆదుకుంటామని తెలిపారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామస్వామి, యాదగిరి, రాము, రవీందర్, రజిత, నాటి విద్యార్థులు పాల్గొన్నారు.



## రెసోనెన్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో రెసో ఫాస్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్

### ఐఐటి,నీట్ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ

**సూర్యాపేట(జనంసాక్షి) :**



విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ లోని రెసోనెన్స్ జూనియర్ కళాశాల సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల డీజిఎం, ఎస్ఏఈ నాగిరెడ్డి తిరుమలరెడ్డి, ఆ కళాశాల జోనల్ హెడ్ ఈ.రాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో రెసోనెన్స్‌జూనియర్ కళాశాల వారి రెసో ఫాస్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాలర్‌షిప్ టెస్ట్ కు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. టూ లెవెల్స్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత విద్యను అందించనున్నట్లు చెప్పారు. ఎంపీసీ, బైపీసీ కోర్సులతో పాటు జాతీయ స్థాయి పరీక్షలైన ఐఐటి జేఈఈ, నీట్ తో పాటు శాట్, ఐఈఎల్ టిఎస్ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాదులోని వివిధ ప్రాంతాలలో రెసిడెన్షియల్ తో పాటు డే స్కాలర్ విధానంలో తమ కళాశాల బ్రాంచ్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి వాతావరణాన్ని తలపించే విధంగా హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ విద్యార్థులు అనేక జాతీయ స్థాయి ఎంట్రన్స్ టెస్ట్ లలో ఉత్తమ ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. గత సంవత్సరం ప్రతి నలుగురిలో ముగ్గురు సీట్లు పొందినట్లు చెప్పారు. ఆఫ్ లైన్ స్కాలర్‌షిప్ టెస్ట్ కు హాజరు కాని విద్యార్థులు ఆన్ లైన్ విధానంలో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్, ఆ తర్వాత రాసే ఎంట్రెన్స్ టెస్టులు, పరీక్ష విధానం, మార్కులు, ఏ విధంగా ప్రిపేర్ కావాలనే అంశాలపై కెరియర్ మార్గదర్శన్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.